# శ్రీ కె. రవిశంకర్

సర్వే నెం. 100, ఓదులపల్లి గ్రామం,  తలుపుల మండలం,
అనంతపురం జిల్లా,  ఆంధ్రప్రదేశ్.

# సంక్షిప్త సారాంశము

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయము, కర్నూలు.

**పరిచయం :**

క్వార్ట్జ్ అనేది ఒక మోటామార్ఫిక్ రాయి. అధికంగా క్వార్ట్జ్ కలిగిన ఇసుకరాయిని అధిక ఉష్ణోగ్రత మరియు పీడనలకు బహిర్గతం చేసినప్పుడు క్వార్ట్జ్ ఏర్పడుతుంది. ఇటువంటి పరిస్థితులకు క్వార్ట్జ్ కణములను కలిపి ఒక దట్టమైన, కఠినమైన సమన్వయ రాయిగా తయారుచేస్తాయి.

శ్రీ కె. రవిశంకర్ గారు క్వార్ట్జ 564870 టన్నుల వార్షిక ఉత్పత్తి కొరకు 40.313 హెక్టార్లు విస్తీర్ణంలో గని ప్రతిపాదిస్తున్నారు. గని లీజు స్థలం సర్వే నెం. 100, ఓదులపల్లి గ్రామం, తలుపుల మండలం, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు కలదు. గని లీజు నోటీసును గనులు మరియు భూగర్భశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు నెం. 9130/R4-1/2016, తేది. 27-04-2017న 20 సంవత్సరాలకు జారీ చేయబడింది. గనులు మరియు భూగర్భశాఖ యొక్క ఉమ్మడి సంచాలకులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు మైనింగ్ ప్రణాళికను ఉత్తర్వు నెం. 2621/M8-ATP/2017, తేది. 09-08-2017 తేదీలో క్వార్ట్జ ఉత్పత్తి సామర్థ్యం 564870 టన్నుల కొరకు ప్రతి సంవత్సరానికి జారీ చేయబడింది. ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క అంచనా వ్యయం రూ. 100 లక్షలు. భారత పర్యావరణ, అటవీ మరియు శీతోష్ణస్థితి మార్పు మంత్రిత్వశాఖ, ఎస్.ఓ. 1533, తేది. సెప్టెంబర్ 14-09-2006 ద్వారా వివిధ పరిశ్రమలు, గనులు లేదా అభివృద్ధి కార్యకలాపాలకు ముందుగానే పర్యావరణ అనుమతి పొందడం తప్పనిసరి చేశారు. కావున ఈ పర్యావరణ అనుమతుల విధానంలో భాగంగా పర్యావరణ ప్రభావ అంచనా అధ్యయనాల కొరకు సూచిక నిబంధనలను భారత పర్యావరణ అటవీ మరియు శీతోష్ణస్థితి మార్పు మంత్రిత్వశాఖ ద్వారా ఉత్తరం నెం. ఎస్ఇఐఎఎ/ఎపి/ఎయేఐఎన్/09/2017/406, తేది. 12-10-2017న పొందడం జరిగింది.

టీమ్ ల్యాబ్స్ మరియు కన్సల్టెంట్స్ వారు ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క పర్యావరణ ప్రభావ అంచనా నివేదిక తయారుచేశారు. ఈ నివేదిక కింద పొందుపర్చబడిన విషయాల ఆధారంగా తయారు చేయడమైనది. ఈ గని నుండి 10 కి.మీ. వ్యాసార్థంలోని ముఖ్యమైన పర్యావరణ భాగములైన నీరు, గాలి, శబ్దం, మట్టి, వృక్ష, జంతు మరియు సామాజిక, ఆర్థిక మొదలగు వివరాలను ఒక ఋతువు కాలంలో పరిశీలించారు. అలాగే ప్రతిపాదిత గని తవ్వకం నుండి వెలువడు వాయు ఉద్గారాలు, ద్రవ మరియు ఘన వ్యర్థాలు మరియు కాలుష్య నియంత్రణ చర్యలు పొందుపర్చారు.

**గని ప్రదేశము :**

గని కౌలుస్థలము 40313 హెక్టార్లు. సర్వే నెం. 100, ఓదులపల్లి గ్రామము, తలుపుల మండలం, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు కలదు. ఈ స్థలం భారతదేశపు సర్వే స్థల వర్ణపటం నెం. 57J/3 మీద $78^{o}$ 04' 49" నుండి $78^{o}$ 07' 50" తూర్పు రేఖాంశము మరియు $14^{o}$ 16' 53 నుండి $14^{o}$ 17' 58" ఉత్తర అక్షాంశముల వద్ద కలదు. ఈ స్థలం సగటు సముద్ర మట్టానికి 563–627 మీటర్ల ఎత్తులో కలదు. గని కౌలు స్థలము చుట్టుప్రక్కల అన్ని దిశలలో బహిరంగ ప్రదేశం కలదు. గని కౌలు స్థలమునకు గోండిపల్లి గ్రామం రోడ్డు కలదు. అనంతపురము నుండి కదిరిని కలుపు రోడ్డు ఈ స్థలానికి 8.2 కి.మీ. దూరంలో నైరుతి దిశలో కలదు. ఈ స్థలానికి సమీప గ్రామము సుబ్బన్నగుట్టపల్లి 0.5 కి.మీ. దూరంలో ఈశాన్య దిశలో కలదు. సమీప పట్టణం కదిరి 19.0 కి.మీ. దూరంలో దక్షిణదిశలో కలదు. సమీప రైల్వేస్టేషన్ కాలసముద్రం 9.2 కి.మీ. దూరంలో నైరుతి దిశలో కలదు. సమీప విమానాశ్రయం పుట్టపర్తి వద్ద నైరుతి 40 కి.మీ. దూరంలో కలదు. మద్దులేరు నైరుతి నుండి పడమర దిశగా 6.4 కి.మీ. దూరంలో నైరుతి దిశలో ప్రవహిస్తుంది. అధ్యయన ప్రాంతంలో 3 అడవులు కలవు. కొక్కరాజుకొండ అడవి 1.4 కి.మీ. దూరంలో ఈశాన్య దిశలో కలదు.

నిగడి ఎక్సటెన్షన్ అడవి దక్షిణ దిశలో 4.0 కి.మీ. దూరంలో కలదు. డోరిగల్లు అడవి ఉత్తర దిశలో 5.2 కి.మీ. దూరంలో కలదు. ఈ స్థలం యొక్క 10 కి.మీ. వ్యాసార్థం లోపల ఎటువంటి సంరక్షక ప్రాంతాలుగాని, కలుషిత ప్రాంతాలు గాని, పర్యావరణ–సున్నిత ప్రాంతాలు గాని మరియు అంతరాష్ట్ర సరిహద్దులు గాని లేవు.

**ప్రతిపాదిత గని త్రవ్వక పద్ధతి :**

గని త్రవ్వకాన్ని యాంత్రిక బహిరంగ త్రవ్వకం పద్ధతి ద్వారా నిర్వహించ నున్నారు. డ్రిల్లింగ్ మరియు బ్లాస్టింగ్ ద్వారా ఖనిజాల తవ్వకం మరియు ప్రక్కనే ఉన్న రాయిని తొలగించడం జరుగుతుంది. బెంచీలు 7 మీ. ఎత్తు 20 మీ. వెడల్పు ఉండి సులభతరంగా ఉండేలా యంత్రాలను మరియు భద్రత కారకాలతో నిర్వహిస్తారు. 115 మి.మీ. వ్యాసం డిటిహెచ్ డ్రిల్ ద్వారా డ్రిల్లింగ్ మరియు సాంకేతికమైన పేలుడు ద్వారా బ్లాస్టింగ్ నిర్వహిస్తారు. గని స్థలం యొక్క భూవినియోగం ఈ క్రింది విధంగా ఉంది.

<u>ఈ స్థలం యొక్క భూవినియోగం</u>

| కార్యాచరణ రకం | 5 సంవత్సరాల ప్రణాళిక కాలంలో, హెక్టర్ | ప్రణాళిక వ్యవధి ప్రాంతం, హెక్టర్ |
|---|---|---|
| ప్రతిపాదిత ప్రాంతం | 4.0 | 10.0 |
| డంపు | 1.2 | 1.2 |
| ఖనిజనిల్వ ప్రాంతం | 0.1 | 0.1 |
| ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ | 0.2 | 0.2 |
| రోడ్స్ | 0.5 | 0.5 |
| గ్రీన్‌బెల్ట్ | 0.5 | 0.5 |
| మిగిలిన ప్రాంతం | 33.813 | 25.513 |
| **మొత్తం** | **40.313** | **40.313** |

**అభివృద్ధి మరియు ఉత్పత్తి :**

క్వార్ట్జ్ ఓవర్‌బర్డెన్ లేకుండా ఉపరితలంలో ఉన్నది. శైధిల్యం చెందిన క్వార్ట్జ్‌ను వేరుచేసిన వ్యర్థ శిలలను డంప్ చేస్తారు.

**గని సంగ్రహణ ప్రణాళిక :**

గని త్రవ్వక కార్యకలాపాలు యాంత్రిక బహిరంగ త్రవ్వకం పద్ధతిలో జరుగుతాయి. నిబంధనల ప్రకారం గని కౌలు స్థలం సరిహద్దు వెంబడి 7.5 మీటర్ల బఫర్ జోన్ ప్రాంతాన్ని మినహాయించి ప్రూవ్డ్, ప్రోబబుల్ మరియు పాసిబుల్ కేటగిరీలలో అంచనా వేయబడిన మొత్తం నిల్వలలో గనితవ్వక కార్యకలాపాలు నిర్వహించవచ్చు. గని తవ్వకం పథకం ఆధారంగా అంచనా వేయబడిన మొత్తం నిల్వలు 5822010 టన్నులు. సగటు ఉత్పత్తి లక్ష్యం సాలీనా 564870 టన్నులు. కావున అంచనా వేసిన గని జీవితకాలం 10 సంవత్సరాలు. యాంత్రిక బహిరంగ త్రవ్వకం కావడం వల్ల ప్రభావం తక్కువ. ల్యాండ్ డిగ్రెడేషన్ ఓపెన్‌కాస్ట్ బెంచీల వరకు పరిమితమై ఉంటుంది మరియు ఈ స్థలాన్ని వ్యర్థాల డంపింగ్ కొరకు, గని రోడ్ల కొరకు ఉపయోగిస్తారు.

**ఉపాధి అవకాశాలు :**

ప్రతిపాదిత గని తవ్వకం కోసం 38 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

**గని ప్రదేశంలో సదుపాయాలు :**

మైనింగ్ కార్యాలయం, క్యాంటీన్, ప్రథమ చికిత్స, విశ్రాంతిగది, మరుగుదొడ్లు మరియు ఖనిజ నిల్వ కొరకు తాత్కాలిక షెడ్లను సిమెంట్, ఇటుక గోడలు మరియు జి.ఐ.షీట్‌తో నిర్మిస్తారు.

## నీటి అవసరాలు మరియు వ్యర్థ జలము :

ఈ గని కొరకు మొత్తం నీటి ఆవశ్యకత పరిమాణం రోజుకి 25 కిలోలీటర్లు. నీటి అవసరం ఈ క్రింది విధంగా వుండును. హరితవన అభివృద్ధికి 3.0 కిలో లీటర్లు, రహదారులపై చల్లుటకు దాదాపుగా 9.6 కిలో లీటర్ల నీటిని, తడి డ్రిల్లింగ్ కొరకు 10.6 కిలోలీటర్లు మరియు గృహ అవసరాలకు 1.8 కిలోలీటర్ల నీటిని వినియోగిస్తారు.

త్రాగునీరు తదితర గృహ అవసరాలకు అవసరమైన నీటిని గొండిపల్లె/ బొద్దయ్యగారి పల్లె గ్రామాల నుండి సరఫరా చేసుకొనెదరు. నిల్వ చేసిన వర్షపు నీటిని రహదారులపై చల్లుటకు, తడి డ్రిల్లింగ్‌నకు మరియు హరితవనం అభివృద్ధికి వినియోగిస్తారు.

## ప్రస్తుత పర్యావరణ పరిస్థితులు :

ఈ ప్రాంతములో గాలి, ఉపరితల మరియు భూగర్భనీటి, శబ్ద మరియు మట్టి నాణ్యతను వివిధ రకాల ప్రమాణాలకు అన్వయించి అక్టోబర్ నుండి డిసెంబర్ 2017 మధ్య మూడు నెలల కాల వ్యవధిలో నిశితంగా పరిశీలించడం జరిగింది. వాయు నాణ్యత నిర్దేశిత ప్రమాణాలకు లోబడి ఉన్నట్లు పరీక్షలలో నిర్ధారణమైనది. నీటి విలువలు కొన్ని పరిమితులను దాటి ఉన్నవి. శబ్ద పర్యావరణ పరిస్థితి నిర్ధేశిత ప్రమాణాలకు లోబడి ఉన్నది. ఈ ప్రాంతంలో షెడ్యూల్–I కి చెందిన వృక్షజాలం, జంతుజాలం లేవు.

## పర్యావరణ ప్రభావాలు గుర్తించుట మరియు లెక్కించుట :

ఈ ప్రక్రియలో కాలుష్యము ముఖ్యంగా గని త్రవ్వక కార్యక్రమాల నుండి మరియు సంబంధిత యంత్రాల నుండి వచ్చును. గని త్రవ్వక కార్యక్రమాలలో బెంచీలు, రోడ్ల అభివృద్ధి, డ్రిల్లింగ్, బ్లాస్టింగ్, త్రవ్వకం మరియు నిర్వహణ, ఖనిజ

మరియు వ్యర్థ పదార్థాల తరలింపు మొదలైనవి ఉంటాయి. ఈ కార్యకలాపాల వల్ల భూసారం కోల్పోవడం, దమ్ము, ధూళి పదార్థాల ఉత్పత్తి, శబ్ద మరియు కంపన స్థాయిలు, వర్షాకాలంలో అధిక రన్–ఆఫ్ మరియు మానవ ఆరోగ్య సమస్యలు వంటి ప్రభావాలు ఉంటాయి.

ఐయస్‌సియస్‌టి 3 మోడల్‌ను ఉపయోగించి వాయుప్రభావం గణించడమైంది. వాటి విలువలు **PM : 0.42** మైక్రోగ్రాము/ఘనపుమీటర్, **$PM_{10}$ :** 0.17 మైక్రోగ్రాము/ఘనపుమీటర్, **$PM_{2.5}$ :** 0.07 మైక్రోగ్రాము/ఘనపుమీటర్ గణించడమైనది. మొత్తంగా వాయునాణ్యతా విలువలు పరిమితులకు లోబడి ఉన్నవి.

**పర్యావరణ నిర్వహణ ప్రణాళిక :**

ఈ పర్యావరణ పరిరక్షణ ప్రణాళికను ప్రాజెక్టు ప్రతిపాదకులు, మైనింగ్ ఇంజనీర్ మరియు భూగర్భ శాస్త్ర నిపుణులతో చర్చించి వివిధ కాలుష్య నివారణ పథకము తయారు చేయబడినది. నిర్ధారించిన వివిధ పర్యావరణ ప్రభావములను నివారించుటకు ఈ ప్రణాళిక ఉద్దేశించినది.

**ధూళిప్రసరణ నియంత్రణ :**

ధూళి ప్రధానంగా గని త్రవ్వకం, డ్రిల్లింగ్, ఖనిజ, వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు రవాణాలో ఎక్కువ ఉత్పన్నం అవుతుంది. అస్థిరమైన (ఫ్యుజిటివ్) దుమ్ము ఉద్గారాలు తగ్గించేందుకు రోడ్లపై నీరు చిలకరించడం వంటి పద్ధతులు ప్రతిపాదించారు. దీనికోసం ట్రాక్టర్ అమర్చిన పిచికారి ఉపయోగిస్తారు. అప్పుడప్పుడు డ్రిల్లింగ్ సమయంలో ఉత్పత్తి అయ్యే దుమ్మును డ్రిల్ రాడ్లను తడి గోనె వస్త్రంతో మూసివేయడం ద్వారా అణచివేస్తారు.

**శబ్ద కాలుష్య నియంత్రణ :**

గని ప్రదేశంలో పనిచేసేటపుడు యంత్రాలు, పరికరాలు మరియు వాహనాల ద్వారా ఎక్కువగా శబ్దం వెలువడే అవకాశం ఉంది. శబ్ద స్థాయిలు తగ్గించడానికి క్రింది చర్యలు తీసుకొంటారు. మెరుగైన సైలెన్సర్‌లు, మఫ్లర్‌లు, శబ్దం ఉత్పత్తి చేసే భాగాలు మూసి ఉంచడం, రవాణా వాహనాలు మరియు శబ్దం ఉత్పత్తి చేసే యంత్రాల క్రమబద్ధమైన మరియు సరైన నిర్వహణ, కార్యాలయం మరియు ఇతర మౌళిక సదుపాయాలు శబ్ద మూలాలకు దూరంగా ఉండడం వల్ల ధ్వని తరంగాల ప్రసరణను తగ్గించవచ్చు. అధిక శబ్ద స్థాయిలకు గురికాకుండా డ్రిల్లింగ్ వద్ద పనిచేయు కార్మికులకు చెవి మఫ్స్/చెవి ప్లగ్స్ వంటి రక్షణ పరికరాలు కల్పిస్తారు. కార్మికులకు షిఫ్ట్‌ల వారీగా విధినిర్వహణ కల్పించడం ద్వారా, వారు అధిక శబ్దస్థాయిలకు గురి అయ్యే సమయాన్ని తగ్గిస్తారు.

**నీటి వనరులు మరియు వ్యర్థ జలాలు :**

గని కార్యకలాపాల కొరకు మొత్తం నీటి ఆవశ్యకత పరిమాణం రోజుకి 25 కిలో లీటర్లు. ఇందులో రహదారులపై చల్లుటకు 9.6 కిలీలోటర్లు, హరితవన అభివృద్ధికి 3.0 కిలోలీటర్లు, గృహ అవసరాల కొరకు 1.8 కిలోలీటర్లు మరియు తడి డ్రిల్లింగ్ కొరకు 10.6 కిలోలీటర్లు వినియోగిస్తారు. గని గుంతలో నిల్వచేసిన వర్షపునీటిని రహదారులపై చల్లుటకు, తడి డ్రిల్లింగ్‌నకు మరియు హరితవనం అభివృద్ధికి వినియోగిస్తారు. త్రాగునీరు తదితర గృహ అవసరాలకు అవసరమైన నీటిని గోండిపల్లె/బొద్దయ్యగారిపల్లె గ్రామాల నుండి సరఫరా చేసుకొనెదరు. దినసరి గృహజల వ్యర్థాలు ఇంచుమించుగా 1.4 కిలోలీటర్లు. గృహ జలవ్యర్థాలను సెప్టిక్ ట్యాంక్‌నకు తరువాత సోక్‌పిట్‌నకు తరలిస్తారు. గని కార్యకలాపాల వల్ల కలుగు ఇతర ప్రధాన ప్రభావాలు క్రమక్షయం మరియు అవక్షేపణం మొత్తం గని

కార్యకలాపాల కొరకు 6.5 హెక్టార్లు ప్రతిపాదించగా అందులో 1.2 హెక్టార్లు గని వ్యర్థాలను నిల్వచేయుటకు (డంపింగ్) కొరకు వినియోగిస్తారు. గని ప్రాంతం వెలుపల అవక్షేపంతో కూడిన ప్రవాహాలు నివారించడానికి రిప్‌రాప్‌తో గార్లాండ్ కాలువను ప్రతిపాదించారు.

**భూనిర్వహణ :**

గని ప్రణాళిక కాలంలో గని గుంత 4.0 హెక్టార్ల ప్రాంతాన్ని, వ్యర్థపదార్థాల నిల్వ (డంపు) కొరకు 1.2 హెక్టార్ల ప్రాంతాన్ని, హరితవనం 0.5 హెక్టార్ల ప్రాంతాన్ని మరియు గనిని సమీపించు రోడ్డు 0.5 హెక్టార్ల ప్రాంతాన్ని ఆక్రమిస్తాయి. గని తవ్వకాలు పూర్తి అయిన తర్వాత తాత్కాలిక నిర్మాణాలను తొలగిస్తారు.

**వ్యర్థపదార్థాల నిర్వహణ :**

వ్యర్థ పదార్థం మరియు ఖనిజ వ్యర్థాలు, 1.2 హెక్టార్ల విస్తీర్ణంలో, గని లీజు ఉత్తరం వైపు నిల్వ చేయబడును. వ్యర్థాలను 20 మీటర్ల ఎత్తులో **45$^{o}$** కోణంలో నిల్వ చేసి, బెంచీల పద్ధతిలో 7 మీటర్ల బెంచీలను ఏర్పాటు చేస్తారు. అనుకూల పరిమాణం లో డంప్ చుట్టూ అడ్డుగోడ నిర్మిస్తారు. భవిష్యత్తులో వ్యర్థాలను పని పూర్తయిన గుంతలను తిరిగి నింపడానికి ఉపయోగిస్తారు.

**సామాజిక ఆర్థిక అంశాలు :**

గని ప్రదేశంలో ఎటువంటి స్థిరనివాసాలు లేవు కావున పునరావాస ప్రణాళిక అవసరంలేదు. ప్రతిపాదిత మైనింగ్ ప్రాజెక్టు 38 మందికి ఉపాధి అందించును. ఉపాధి అందించడమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వానికి, గ్రామ పంచాయితీకి రాయల్టి అందుతుంది. ఇది గని చేయు ప్రదేశం చుట్టూ ప్రజల ఆర్థిక స్థితిని మెరుగు చేస్తుంది.

**హరితవనం :**

హరితవనం ఏర్పాటు అనేది పర్యావరణ పరిరక్షణ చర్యలలో ఒక ప్రధాన భాగంగా సిఫార్సు చేయబడినది. దుమ్ము నియంత్రణ కొరకు నీరు చల్లడంతో పాటు అదనంగా హరితవనం ఏర్పాటు ప్రతిపాదించబడింది. గని ప్రదేశం లోపల, చుట్టూ, ఖనిజ సరఫరా వంటి సౌకర్యాల దగ్గర, పునరుద్ధరణ విధానంలో వదిలివేసిన గని, మొదలైన చోట్ల దట్టమైన హరితవనం ఏర్పాటు ప్రతిపాదించారు. సుమారు 0.5 హెక్టార్ల (750 మొక్కలు) ప్రాంతంలో వచ్చే 5 సంవత్సరాల కాలంలో నాటించడానికి ప్రతిపాదించారు. క్రమం తప్పకుండా నీళ్ళు, ఎరువు మరియు కంచె వేయడం వంటి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి మొక్కల మనుగడ రేటు 90% సాధించడానికి కృషి చేస్తారు.

**వృత్తిపరమైన రక్షణ, ఆరోగ్యం :**

ఉద్యోగులందరికి సేఫ్టీబూట్లు, హెల్మెట్లు మరియు ధూళి ముసుగులు మొదలైన భద్రతా పరికరాలు అందచేయడం జరుగుతుంది. గని ప్రదేశంలో కార్మికుల భద్రత కోసం ధూళి ఎక్కువగా ఉత్పత్తి అయ్యే ప్రదేశాల వద్ద పనిచేయు కార్మికులకు ధూళి నుండి రక్షించుకునేందుకు ధూళి ముసుగులు అందజేయడం జరుగుతుంది. దుమ్ము, ధూళి పదార్థాలను పీల్చకుండా ధూళి ముసుగులు నిరోధిస్తాయి. తద్వారా ఊపిరితిత్తుల వ్యాధులు మరియు ఇతర శ్వాస సంబంధిత రుగ్మతల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. కార్మికులకు క్రమబద్ధమైన ఆరోగ్య పర్యవేక్షణ నిర్వహిస్తారు. దుమ్ము ఉత్పత్తి అయ్యే ప్రదేశాల నుండి, నియమిత కాలంలో ఆరోగ్య పర్యవేక్షణ తర్వాత ఉద్యోగులను వంతుల వారీగా మార్చడం ద్వారా దుమ్ము కారణంగా కలిగే ప్రభావాన్ని తగ్గిస్తారు.

**పర్యావరణ పర్యవేక్షణ కార్యక్రమం :**

ఈ కార్యక్రమంలో భాగంగా గాలి, మట్టి, శబ్దం మరియు నీటి నమూనాల సేకరణ మరియు విశ్లేషణ ఉంటుంది. ఈ పర్యావరణ పర్యవేక్షణ కార్యక్రమాన్ని గని

చేయు ప్రదేశంలో మరియు పరిసర ప్రాంతాల్లో కాలుష్యం స్థాయిని అంచనా వేయడానికి క్రమం తప్పకుండా నిర్వహిస్తారు. పర్యావరణ సంబంధిత కార్యకలాపాలను చూసుకోవడానికి గని నిర్వాహకుని నేతృత్వంలో పర్యావరణ నిర్వహణ విభాగం ఏర్పాటుచేయబడుతుంది. పర్యావరణ నిర్వహణ యొక్క అంచనా వ్యయం రూ. 16.2 లక్షలు. వార్షిక పునరావృత వ్యయం రూ. 9.05 లక్షలు.

**కార్పోరేట్ సామాజిక బాధ్యత :**

సామాజిక బాధ్యతలో భాగంగా ఐదు సంవత్సరాల కాల వ్యవధికి రూ.2.5 లక్షలు ఖర్చు చేయుటకు ప్రతిపాదించారు. దీనిలో భాగంగా తాగునీటి సౌకర్యాలను ఏర్పాటుచేయడం, సౌర వీధిదీపాలను ఏర్పాటుచేయడం, చెట్లు పెంచడం, క్రీడా మైదానాలను అభివృద్ధి చేయడం జరుగుతుంది. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ సౌకర్యాలకు అనుగుణంగా తగు శిక్షణ కల్పించుట మరియు కుట్టు మిషను శిక్షణ లాంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల మహిళలకు తోడ్పాటును అందించడం మరియు పేద క్రీడాకారులకు చేయూతనందించుటకు ఆర్థికంగా తోడ్పడతారు.

**గని మూసివేత ప్రణాళిక :**

గని తవ్వకం, డంపింగ్, రహదారులు, ర్యాంప్‌లు మరియు ఇతర నిర్మాణాల కొరకు వినియోగించిన భూమిని గని మూసివేతకు ముందు పూర్తిగా శుద్ధి చేస్తారు. ఆ విధంగా గని జీవిత కాల వ్యవధి యొక్క ఆఖరి 5 సంవత్సరాల కాలంలో పూర్తిగా పునరుద్ధరణ చేస్తారు. గని తవ్వకం పూర్తయిన తర్వాత కాలంలో గని మూసివేతకు ముందు పునరుద్ధరణ జరుగుతుంది. గని మూసివేత ప్రణాళికలో వ్యర్థ పదార్థాలను తిరిగి నింపడం, గుంత చుట్టూ కంచె వేయటం, హరితవనం అభివృద్ధి మొదలైనవి ఉండును.